క్లుప్తంగా

ఆడారి తులసీరావు ట్రస్ట్ సేవలు అభినందనీయం



దంతాలను పరీక్షిస్తున్న వైద్యుడు

సింధియా: సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన ఆడారి తులసీరావు ట్రస్ట్ సేవలు అభినందనీయమని 63వ వార్డు వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పిలక రామ్మోహనరెడ్డి అన్నారు. కాకరలోవలో పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ సూచనల మేరకు ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 200 మందికి దంత వైద్య పరీక్షలు చేశారు. దంతాలను శుభ్రంగా ఉంచుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చునని వైద్యులు సూచించారు. కార్యక్రమంలో భోగవిల్లి నాగభూషణం, వార్డు అధ్యక్షులు సోమాదుల సురేష్, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ సంఘం నాయకులు కొట్నాన రవి పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి ఘనంగా తులసి పూజ



సహస్ర తులసి పూజలో సిరులతల్లి

డాబాగార్డెన్స్ : బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మికి గురువారం సహస్ర తులసిపూజ నిర్వహించారు. ఉదయం 8 నుంచి 9 గంటల వరకు నిర్వహించిన పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. పంచామృతాభిషేక సేవ, శ్రీచక్రనవావర్ణార్చన లక్ష్మీహోమంలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. ఈ ప్రత్యేక పూజలో పరోక్ష పద్ధతిలో పాల్గొనే ఆసక్తి గల భక్తులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, టౌన్‌కొత్తరోడ్డు శాఖ, అకౌంట్ నంబరు 060810011006691, ఐఎఫ్‌ఎస్‌సీ కోడ్ యూబీఐఎన్ 806081లో పూజా రుసుం చెల్లించవచ్చు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె.శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం, పలువురు ధర్మకర్తలు, ఏఈవో తిరుమలేశ్వరరావు, ఆలయ పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు క్షీరాభిషేక సేవ..

కనకమహాలక్ష్మికి శుక్రవారం క్షీరాభిషేక సేవ నిర్వహించనున్నారు. ఈ ప్రత్యేక పూజలో పాల్గొనదలిచే భక్తులు రూ.500 చెల్లించిన యెడల పూజకు దంపతులను లేదా ఇద్దర్ని అనుమతించనున్నారు. పూజలో పాల్గొనదలిచే భక్తులు 0891–2566514, 2711725 నంబర్లలో సంప్రదించవచ్చు.

వైభవంగా అప్పన్నకు ఆర్జిత సేవలు



కంకణధారణ ఘట్టం నిర్వహిస్తున్న అర్చకులు

సింహాచలం: శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం ఆర్జిత సేవలు వైభవంగా నిర్వహించారు. స్వామివారి ఉత్సవమూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి, భూదేవిలను ఆలయ కల్యాణ మండపంలోని వేదికపై అధిష్టంపజేసి ఉభయదాతలను స్వర్ణ పుష్పాలతో ప్రదక్షిణ చేయించారు. స్వామి సన్నిధిలో విష్వక్సేనపూజ, పుణ్యావాచనం నిర్వహించారు. అష్టోత్తర శత నామావళి పూజ చేస్తూ 108 స్వర్ణపుష్పాలతో అర్చన చేశారు. ఆలయ సూపరింటిండెంట్ సునీల్ ఏర్పాట్లు పర్యవేక్షించారు. శ్రీ వరాహ లక్ష్మీనృసింహస్వామికి గురువారం నిత్యకల్యాణం విశేషంగా జరిగింది. ఆలయ కల్యాణమండపంలోని వేదికపై స్వామివారి ఉత్సవ మూర్తులు గోవిందరాజస్వామి, శ్రీదేవి,భూదేవిలను అధిష్టంపజేశారు. విష్వక్సేనపూజ, పుణ్యాహవచనం, సంకల్పం, కంకణధారణ, యజ్ఞోపవీతం, జీలకర్రబెల్లం, మాంగళ్యధారణ, తలంబ్రాలు ఘట్టాలతో కల్యాణం వైభవంగా నిర్వహించారు.

ప్రగతి బాట

59వ వార్డులో రూ.3.5కోట్లతో అభివృద్ధి పనులు



హనుమాన్ సంజీవ్‌కాలనీ కొండ ప్రాంతంలో రోడ్డు పరిస్థితి(నాడు)



కొండ ప్రాంతంలో వేసిన సీసీ రోడ్డు(నేడు)



శాంతినగర్‌లో రూ.16 లక్షలలో వేసిన సీసీ రోడ్డు(నేడు)



శాంతినగర్ రోడ్డు దుస్థితి(నాడు)

మల్కాపురం: శిథిలమైన రోడ్లు.. అధ్వానంగా మెట్ల మార్గాలు. రాకపోకలకు ప్రజలకు నిత్యం అవస్థలు.. ఇదీ జీవీఎంసీ 59వ వార్డులోని పలు ప్రాంతాల్లో నాటి పరిస్థితి. నేడు ఆ ప్రాంతాల రూపు రేఖలు మారాయి. ప్రజలు ప్రశాంతంగా తమ ఇళ్లకు చేరుకుంటున్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంతో ఆయా ప్రాంతాల వాసుల కష్టాలు తీరాయి. ప్రగతి బాట పట్టాయి. వార్డు పరిధిలో రూ.3.5 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టారు.

చేపట్టిన అభివృద్ధి పనుల్లో కొన్ని...

- రూ. కోటితో ములగాడ హౌసింగ్‌కాలనీలో అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ నిర్మాణం.
- ములగాడ హౌసింగ్‌కాలనీ పరిధిలో రూ.25 లక్షలతో సీసీ రోడ్డు .
- శాంతినగర్ కొండ ప్రాంతంలో రూ.16 లక్షలతో సీసీ రోడ్డు,సీసీ మెట్ల మార్గం.
- ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీలో రూ.25 లక్షలతో సామాజిక భవనం నిర్మాణం.
- హిమాచల్‌నగర్ కొండ ప్రాంతంలో రూ.30 లక్షలతో సీసీ రోడ్డు
- వాయుపుత్రకాలనీ పరిధి రూ. 30లక్షలతో సీసీ రోడ్డు
- ఎక్స్‌సర్వీస్‌మెన్‌కాలనీ పరిధిలో రూ.29.50 లక్షలతో బీటీ రోడ్డు నిర్మాణం
- నక్కవానిపాలెం పరిధిలో రూ. 20 లక్షలతో సీసీ రోడ్డు, మెట్లు మార్గం నిర్మాణం.
- హిమాచల్‌నగర్ కొండ ప్రాంతంలో సీసీ రోడ్డు,సీసీ మెట్ల మార్గానికి రూ.30 లక్షలు ఖర్చు చేశారు.



అధ్వానంగా హిమాచల్‌నగర్ కొండ ప్రాంతం(నాడు)

- హిమాచల్‌నగర్ ప్రాంతంలో రూ.10 లక్షలతో బీటీ రోడ్డు ఏర్పాటు.



హిమాచల్‌నగర్ ప్రాంతంలో వేసిన మెట్ల మార్గం(నేడు)

- హిమాచల్‌నగర్ ప్రాంతంలో సామాజిక భవనం కోసం రూ. 10 లక్షలు కేటాయించారు.

ఇచ్చిన హామీలు నెరవేర్చుతున్నాం



గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా పర్యటించినప్పుడు ఆయా ప్రాంతాల్లో సమస్యలు తెలుసుకున్నాం. వాటిని కొద్ది నెలల వ్యవధి లోనే పరిష్కరించి చూపించాం. వార్డును ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం. వార్డులో కొన్నేళ్లుగా ప్రతిపాదనల్లోనే ఉన్న అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణం,కొండ ప్రాంతాల్లో సీసీ రోడ్లు, మెట్ల మార్గాలు ఏర్పాటు చేసి అభివృద్ధి చూపించాం.

–ఆడారి ఆనంద్‌కుమార్,
వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త

త్వరలో మరిన్ని అభివృద్ధి పనులు



ఎన్నికల సమయంలో,గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఇక్కడ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం 60 శాతం హామీలు నెరవేర్చాం.పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ చొరవతో వార్డులో పలు అభివృద్ధి పనులు పూర్తి చేశాం. మరిన్ని పనులు త్వరలో చేపడతాం.

– పుర్రె పూర్ణశ్రీయాదవ్,
59వ వార్డు కార్పొరేటర్

సమస్యల పరిష్కారానికే గడప గడపకు..

- వైఎస్సార్‌సీపీ 'పశ్చిమ' సమన్వయకర్త ఆడారి
- 89వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



అభివృద్ధి పనుల శిలాఫలకం ఆవిష్కరిస్తున్న ఆనంద్ కుమార్, కార్పొరేటర్ రమేష్ నాయుడు

గోపాలపట్నం: ప్రజా సమస్యలు తెలుసుకుని వాటిని పరిష్కరించడానికే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తమను గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా మీ వద్దకు పంపించారని పశ్చిమ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 89వ వార్డులో గురువారం ఆయన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. గణపతినగర్‌లో రూ.4 లక్షలతో, చంద్రనగర్‌లో రూ.20 లక్షలతో కాల్వల నిర్మాణం చేపట్టనున్నామని తెలిపారు. పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆయన ఆవిష్కరించారు. కొత్తపాలెం శివారు ప్రాంతం ప్రతీ ఏటా ముంపునకు గురవుతున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం కోసం స్థానిక రైతులతో సమావేశం నిర్వహించారు. స్వయంగా ఇక్కడి కాల్వలను పరిశీలించారు. రైతుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. అందరికీ ఆమోద యోగ్యమైన విధంగా కాల్వలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. నీటి పారుదల సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకుంటానని తెలిపారు. ఈ సందర్భంగా ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి కృషి చేస్తుందని తెలిపారు. కార్యక్రమంలో జీవీఎంసీ కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, 89వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, వైఎస్సార్‌సీపీ నాయకులు ఆళ్ల పైడిరాజు, అయితం శెట్టి రేణుకా గోపాలకృష్ణ, గేదెల మురళీ కృష్ణ, ఈఈ సంతోషి కుమారి, ఏఈ వెంకటలక్ష్మి, స్థానికులు బూర్లె నాయుడు, బాబూరావు, అధిక సంఖ్యలో రైతులు, స్థానికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు వేగవంతం



శ్మశాన వాటికలో అభివృద్ధి పనుల గురించి ఆరా తీస్తున్న డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్

గోపాలపట్నం: జీవీఎంసీ 52వ వార్డులో అభివృద్ధి పనులు వేగవంతం చేసినట్టు డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ చెప్పారు. వార్డులోని పలు ప్రాంతాల్లో జీవీఎంసీ అధికారులతో కలిసి గురువారం డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ విస్తృతంగా పర్యటించారు. పాత కరాసా, కొత్త కరాసా, ప్రియాంకా కాలనీ, హిందూ, క్రిస్టియన్ ముస్లిం శ్మశాన వాటికల్లో రహదారులు, కాల్వలు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పార్కుల్లో లైటింగ్, మంచినీటి సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. అలాగే గ్రీన్ బెల్టుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టామని తెలిపారు. కమిషనర్ కూడా దీనిపై సానుకూలంగా స్పందించారని చెప్పారు. కార్యక్రమంలో డీఈ ఏడు కొండలు, ఏఈ ఉష, వైఎస్సార్‌సీపీ నగర కార్యదర్శి వెదుళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతీ ఇంటికి సంక్షేమ ఫలాలు



సంక్షేమ పథకాల బ్రోచర్ అందిస్తున్న ఆడారి ఆనంద్‌కుమార్

కంచరపాలెం: ప్రతీ ఇంటికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైఎస్సార్‌సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వకర్త ఆడారి ఆనంద్‌కుమార్ అన్నారు. జీవీఎంసీ 56వ వార్డు కంచరపాలెంలోని 266 సచివాలయం పరిధి దుర్గానగర్, పల్లివీధి ప్రాంతాల్లో గురువారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఇప్పటి వరకు ప్రభుత్వం అందించిన సంక్షేమ ఫలాలను వివరిస్తూ ప్రజల సమస్యలను ఆయన తెలుసుకున్నారు. వార్డులో సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. ఈ సందర్భంగా ఆనంద్ కుమార్ మాట్లాడుతూ గతంలో రాజకీయ నాయకులు రాజకీయాలు కోసం ప్రజలను మోసం చేసేవారన్నారు. నేడు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంపూర్ణ మనసుతో ప్రజలకు మంచి చేయాలనే దృఢ సంకల్పంతో పని చేస్తున్నారని కొనియాడారు. అందులో భాగంగా ప్రజలు నాయకులు చుట్టూ తిరిగే పని లేకుండా పథకాలు ఇంటికే అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో వార్డు అధ్యక్షుడు ఆడారి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇన్‌చార్జిలు, మహిళా నాయకులు, జీవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రానికి వ్యతిరేకంగా సీపీఐ బస్సుయాత్ర



బస్సుయాత్రను ప్రారంభిస్తున్న ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి అమర్‌జీత్ కౌర్

కూర్మన్నపాలెం: నరేంద్రమోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, విశాఖ స్టీల్‌ప్లాంట్‌తోపాటు ఇతర ప్రభుత్వ రంగం సంస్థలను కాపాడుకుందామని ఏఐటీయూసీ జాతీయ కార్యదర్శి అమర్‌జీత్ కౌర్ పిలుపునిచ్చారు. రాష్ట్రాన్ని రక్షించండి.. దేశాన్ని కాపాడండి అనే నినాదంతో సీపీఐ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సుయాత్రను గురువారం కూర్మన్నపాలెం ఉక్కు దీక్ష శిబిరం వద్ద ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ, ప్రభుత్వరంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. లాభాలను ఆర్జిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేట్ వ్యక్తులకు కారుచౌకగా ధారాదత్తం చేయాలనుకోవడం అన్యాయమన్నారు. ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని హెచ్చరించారు. ప్రజల్లో ఉక్కు ఉద్యమంపై చైతన్యం కలిగిస్తూ ప్రారంభమైన బస్సుయాత్ర.. రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగించి సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే భారీ బహిరంగ సభతో ముగుస్తుందన్నారు. సీపీఐ ప్రచార జాతా–బస్సుయాత్రకు అడుగడుగునా స్వాగతం పలికి జయప్రదం చేయాలని ప్రజలను అమర్‌జీత్ కౌర్ కోరారు. కార్యక్రమంలో స్టీల్‌ప్లాంట్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ, మంత్రి రాజశేఖర్, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సహాయ కార్యదర్శి జె.వి.సత్యానారాయణమూర్తి, ముప్పాళ్ల నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు ఓబులేసు, ఆర్.రవీంద్రనాథ్, అక్కినేని వనజ, జిల్లా సీపీఐ కార్యదర్శి ఎం.పైడిరాజు, గుర్తింపు యూనియన్ అదనపు కార్యదర్శి జె.రామకృష్ణ, సీపీఐ ఫ్లోర్ లీడర్ స్టాలిన్, కసిరెడ్డి సత్యనారాయణ, ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నాయకులు సీహెచ్ నర్సింగరావు, జె.అయోధ్యరామ్, ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యుడు కె.రాజబాబు, ఉక్కు నగరం సీపీఐ కార్యదర్శి తాండ్ర కనకరాజు, జి.ఆనంద్, కె.రాజబాబు, రాష్ట్ర యువజన సంఘం, విద్యార్థి సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

శ్రావణమాస పూజలు ప్రారంభం



శ్రావణలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న కార్పొరేటర్ నాగేశ్వరరావు తదితరులు

సింధియా: జీవీఎంసీ 40వ వార్డు షిప్‌యార్డ్‌కాలనీ రామాలయంలో గురువారం శ్రావణమాస పూజలు ప్రారంభమయ్యాయి. వార్డు కార్పొరేటర్, ఆలయ ధర్మకర్త గుండపు నాగేశ్వరరావు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా శ్రావణమాసంలో శ్రావణ లక్ష్మిని నెలకొల్పి ప్రత్యేక పూజలు చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ నెల 25వ తేదీన వరలక్ష్మీదేవి వత్రాన్ని పురస్కరించుకుని గర మేయర్ గొలగాని హరి వెంకట కుమారితో పాటు కార్పొరేటర్లు కొణతాల సుధ, గులిగిండల లావణ్య, పుర్రె పూర్ణశ్రీ, గుడివాడ అనూష తదితరులను సన్మానించనున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో రామాలయం ప్రధాన అర్చకులు శ్రీనివాసపంతులు తదితరులు పాల్గొన్నారు

స్టీల్‌ప్లాంట్ పరిరక్షణకు ఐక్య పోరాటం



917వ రోజు ఉక్కు దీక్షలో పాల్గొన్న నాయకులు

కూర్మన్నపాలెం: వైజాగ్ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా జరుగుతున్న ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై పోరాడాలని పోరాట కమిటీ నాయకులు పిలుపునిచ్చారు. కూర్మన్నపాలెం కూడలిలోని స్టీల్‌ప్లాంట్ ఆర్చి వద్ద జరుగుతున్న ఉక్కు రిలే నిరాహార దీక్షలు గురువారం నాటికి 917వ రోజుకు చేరుకున్నాయి. సీపీఐ నాయకులు పాల్గొని కార్మికులు చేస్తున్న దీక్షలకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పోరాట కమిటీ నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వ రంగాన్ని కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టేందుకు నరేంద్రమోదీ ప్రభుత్వం తహతహలాడుతోందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ జోలికి వస్తే కార్మికులు, నిర్వాసితులు, రాష్ట్ర ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. దీక్షలు చేపట్టి 917 రోజులు గడుస్తున్నా.. కేంద్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడం దారుణమన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను కొనడానికి ఎవ్వరూ వచ్చినా అడ్డుకుంటామని, పోరాటలు, ప్రాణత్యాగాలతో ఏర్పాటైన కర్మాగారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రైవేట్‌పరం కానివ్వమన్నారు. ఉక్కు కర్మాగారం ఏర్పాటుకు ఎంతో మంది నాయకులు, అమరవీరులు త్యాగం ముడిపడి ఉందని, నిర్వాసితులు తమ విలువైన భూములను త్యాగం చేశారని, అటువంటి పరిశ్రమను అమ్మితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. పోరాట కమిటీ నాయకులు, ఇతర కార్మికులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన



కాలువ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు పరిధి అచ్చెంనాయుడులోవలో చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులను వార్డు కార్పొరేటర్, జీవీఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బల్ల లక్ష్మణరావు గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా లక్ష్మణరావు మాట్లాడుతూ కాంట్రాక్టర్లకు పలు సూచనలు చేశారు. పనులను వేగంగా పూర్తి చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించి నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు సంతోష్, రావాడ అప్పారావు, రామకృష్ణ పాల్గొన్నారు.

- త్రినాథపురంలో తరచూ మంచినీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని స్థానికులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు గురువారం కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు ఆ ప్రాంతంలో పర్యటించారు. మంచినీటి సరఫరాను పరిశీలించి సంబంధిత అధికారులను పిలిచి మంచినీటి సరఫరాలో అంతరాయం లేకుండా చూడాలని ఆదేశించారు. కార్యక్రమంలో మంచినీటి విభాగం ఫిట్టర్ గోవింద్‌తో పాటు స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బావుల్లో గంబూషియా చేపల విడుదల



మంచినీటి బావిలో గంబూషియా చేపలు విడుదల చేస్తున్న కార్పొరేటర్ లక్ష్మణరావు

సింథియా: జీవీఎంసీ 62వ వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లోని మంచినీటి బావుల్లో గంబూషియా చేపలను గురువారం వార్డు కార్పొరేటర్ బల్ల లక్ష్మణరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులైన డెంగ్యూ, మలేరియా వ్యాధులు దోమల వల్లే వస్తాయన్నారు. వాటిని కట్టడి చేయడానికి ఈ చేపలు విడుదల చేసినట్టు చెప్పారు. డ్రైడే–ఫ్రైడేపై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరుచుకుని ప్రతి శుక్రవారం, మంగళవారం ఇంట్లో అత్యవసరానికి మినహా మిగిలిన నీటి పాత్రలను ఖాళీ ఆరబెట్టాలని సూచించారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త వహించాలన్నారు. కార్యక్రమంలో మల్కాపురం మలేరియా ఇన్‌స్పెక్టర్ డి. రవికుమార్, జిల్లా మలేరియా విభాగం హెల్త్ సూపర్‌వైజర్ బి.సూర్యనారాయణ, హెల్త్ అసిస్టెంట్ రోమాల వేణుబాబు, సూపర్‌వైజర్ దుల్లా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

హెటిరో డ్రగ్స్‌లో ఉద్యోగాలకు 21న క్యాంపస్ ఇంటర్వ్యూలు

గాజువాక: ప్రముఖ ఫార్మా కంపెనీ హెటిరో డ్రగ్స్ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ యూనిట్లలో ఉద్యోగాల భర్తీకి ఈనెల 21న స్థానిక టీఎస్సార్, టీబీకే డిగ్రీ కళాశాలలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్టు ఆ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.విష్ణువర్ధన్‌రావు తెలిపారు. ఎమ్మెస్సీ కెమిస్ట్రీ విద్యార్థులు, 2019–2023 మధ్య బీఎస్సీ కెమిస్ట్రీ పూర్తి చేసి 26 ఏళ్ల లోపు వయస్సుగల అభ్యర్థులు ఈ ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చన్నారు. ఎంపికైన అభ్యర్థులకు వార్షిక వేతనం రూ.2.70 లక్షల నుంచి రూ.2.80 లక్షల వరకు ఉంటుందన్నారు. అభ్యర్థులు తమ బయోడేటా, గుర్తింపు కార్డు, విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఇంటర్వ్యూలకు హాజరు కావచ్చని తెలిపారు.

మహిళా పారిశ్రామికవేత్తలకు అపార అవకాశాలు

అల్లిపురం : మహిళా పారిశ్రామిక వేత్తలకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, సమయపాలన విషయంలో మహిళలు మెరుగైన పనితీరు కనబరుస్తున్నారని ఏపీ ఛాంబర్స్ ప్రెసిడెంట్ పైడా కృష్ణప్రసాద్ అన్నారు. ఛాంబర్స్ మహిళా పారిశ్రామిక వేత్తల విభాగం ఆధ్వర్యంలో నగరంలోని ఒక హోటల్లో నిర్వహించిన మహిళా సభ్యుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళా విభాగం అధ్యక్షురాలు అల్లా లీలారాణి మాట్లాడుతూ 20 మంది సభ్యులతో ప్రారంభించిన మహిళా విభాగంలో నేడు 88 మంది ఉన్నారన్నారు. ఈ సందర్భంగా ఏపీ ఛాంబర్స్ అధ్యక్షుడిగా పైడా కృష్ణప్రసాద్ పదవీ కాలం సెప్టెంబర్ 9తో ముగుస్తున్న సందర్భంగా మహిళా విభాగం సభ్యులు ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో జి.సాంబశివరావు, యార్లగడ్డ గీత, డాక్టర్ కె.కుమార్‌రాజా, విశాఖపట్నం జోన్ చైర్మన్ కె.ఆర్.బి.ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF III ADDL JUNIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 1045/2021
NOTICE

Between :
Kasarapu Prakash .....Plaintiff
And :
Basava Ramana Reddy .....Defendant
To,
Defendant :
Basava Ramana Reddy,
S/o. B.Pydi Reddy, Hindu, aged about 50 years, R/o. D.No. 57-6-15, Mallasurivari Street, Opp: Raiathu bazar, Kancharapalem, Visakhapatnam-6.

Take Notice that the above suit filed by plaintiff and the same was posted for hearing at **10.30 A.M. on 11.09.2023** before the above said Court and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence and expert.

GAPPALA RAJU, Advocate
Visakhapatnam.
Cell: **9848695959, 9494500059**

31న భెల్ గుర్తింపు యూనియన్ ఎన్నికలు



భెల్ (హెచ్‌పీవీపీ) పరిపాలనా భవనం

అక్కిరెడ్డిపాలెం: భెల్ (హెచ్‌పీవీపీ) విశాఖపట్నం యూనిట్‌లో గుర్తింపు యూనియన్ ఎన్నికలు ఈ నెల 31న జరగనున్నట్లు రిటర్నింగ్ అధికారి డి.శ్రీనివాసులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఎన్నికల్లో 450 మంది కార్మికులు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ఓటింగ్ ప్రక్రియ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు జరగనుంది. అదే రోజు సాయంత్రం 5 గంటల నుంచి కౌంటింగ్ నిర్వహించనున్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను 25వ తేదీన నిర్వహించనున్నారు.

ఇంటక్, సిటూ అలయన్స్ ఫ్రంట్‌ను గెలిపించండి

అక్కిరెడ్డిపాలెం: ఈ నెల 31న జరగనున్న భెల్(హెచ్‌పీవీపీ) గుర్తింపు యూనియన్ ఎన్నికల్లో ఐఎన్‌టీయూసీ, సీఐటీయూ ఫ్రంట్‌ల అలయన్స్‌ను గెలిపించాలని భెల్ హైదరాబాద్ యూనిట్ ఇంటక్ ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి కోరారు. ఎన్నికల సందర్భంగా గురువారం సంస్థలో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. ఈ రెండు యూనియన్లు నిరంతరం కార్మికుల శ్రేయస్సు, హక్కుల కోసం పోరాడుతున్నాయన్నారు. ఈ ఫ్రంట్‌లను గెలిపిస్తే కార్మికులకు న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు బి.ఆనందరావు, గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి ఉరుకూటి బాబూరావు, గుర్తింపు యూనియన్ అధ్యక్షుడిగా పోటీలో నిలిచిన జి.టి.పి.ప్రకాష్, వి.ఎస్.మూర్తి, కె.విజయ్‌కుమార్, చిట్టిబాబు, పి.ఆనంద్‌కుమార్, ఎస్.జగన్నాథరావు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ వారి కార్యాలయం, గోపాలపట్నం

రిక.నెం.1156/ఎ/తేది 07-08-2023

పత్రికా ప్రకటన

గోపాలపట్నం మండలం, మర్రిపాలెం గ్రామ కాపురస్తురాలు శ్రీమతి ఎ.పార్వతి, భర్త అప్పారావు, ఇంటి నెం. 38–19–110, జ్యోతినగర్, మర్రిపాలెం గ్రామం, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం నందు ఈ క్రింది పట్టికలో తెలిపిన స్థలమునకు 'నిరభ్యంతర ధృవీకరణపత్రం' (NOC) మంజూరు చేయవలసినదిగా కోరియున్నారు.

గ్రామం పేరు	సర్వే నెం.	విస్తీర్ణము
ఇంటి నెం 38–19–110, జ్యోతినగర్, మర్రిపాలెం గ్రామం	61-2D2B Part	75 చ॥గజాలు

పైన తెలిపిన భూమికి 'నిరభ్యంతర ధృవీకరణ పత్రము' (NOC) మంజూరు చేయుటకు ఎవరికైన ఎటువంటి అభ్యంతరములు ఉన్నచో ఈ ప్రకటన వెలువడిన 15 దినములలోగా శ్రీ జాయింటు కలక్టరు మరియు కాంపిటెంట్ అథారిటీ, అర్బన్ ల్యాండ్ సీలింగ్, కలక్టరు కార్యాలయము, విశాఖపట్నం వారికి మరియు శ్రీ తహసీల్దార్, గోపాలపట్నం వారికి లిఖితపూర్వకముగా తెలియజేయవలసినదిగా కోరడమైనది.

తహసీల్దార్, గోపాలపట్నం మండలం, విశాఖపట్నం